క్లుప్తంగా

75 మంది నిరుపేదలకు పింఛన్లు


పింఛన్లు అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

అగనంపూడి: 15 సంవత్సరాలుగా 75 మంది నిరుపేదలకు పింఛన్లు అందిస్తున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి. స్వామి అన్నారు. పెదమడకకు చెందిన సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 75మంది నిరుపేద వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు రూ.200 చొప్పున పింఛన్లను ఆయన చేతులమీదుగా అందజేశారు. మూడు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుదే సుశీలా గజేంద్రరావు, నిమ్మకూరి రమేష్, శీరంశెట్టి గోవిందరావు, కిడిమి హనుమంత రావు, మస్తాన్‌రెడ్డి, జామి గణేష్, పిళ్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకుడికి సీసీయూ డాక్టరేట్


డాక్టరేట్ అందుకున్న బోసుబాబు

ఉక్కునగరం: స్టీల్ ఏఐటీయూసీ మాజీ అధ్యక్షుడు, సీపీఐ నాయకుడు జి. బోసుబాబుకు మలావి దేశానికి చెందిన సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్సిటీ (సీసీయూ) డాక్టరేట్ అందించింది. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు వర్సిటీ ఏటా డాక్టరేట్‌లను ప్రదానం చేస్తోంది. అందులో భాగంగా కార్మిక నాయకునిగా బోసుబాబు చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది. మంగళవారం ముంబైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ చాన్సలర్ చేతుల మీదుగా బోసుబాబు డాక్టరేట్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్, పలువురు అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ


విద్యార్థికి కళ్లద్దాలు అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

కూర్మన్నపాలెం: కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీవీ సహాయ చారిటబుల్ ట్రస్ట్ మరియు మొహసిన్ స్కూల్ హెల్త్ ఐకేర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 42 మంది విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. గత నెలలో పాఠశాలలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం ఉన్న కొందరు విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. వారి మంగళవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ మన్నాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

789వ రోజుకు ఉక్కు రిలే దీక్షలు


దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ పక్షాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న ఉక్కు రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 789వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌పాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఐదో రోజు.. అదే జోరు

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'


87వ వార్డులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు


65వ వార్డు వాంబే కాలనీలో స్టిక్కర్లను అందజేస్తున్న పార్టీ నాయకులు


70వ వార్డు దశమి కొండకాలనీలో ప్రజల అభిప్రాయం సేకరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం అయిదో రోజూ ఉత్సాహంగా సాగింది. నాయకులు వార్డుల్లోని గడపగడపకు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజలకు ఏ విధంగా నష్టం వాటిల్లిందో తెలియజేశారు. గృహ యజమాని అనుమతితో ఇంటి గోడలకు మా భవిష్యత్తు నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికిస్తున్నారు.

అపూర్వ ఆదరణ

70వ వార్డు దశమికొండ కాలనీలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందుతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సంతృప్తిగా ఉన్నాయా అంటూ మహిళల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, పాలఘాట్ కృష్ణ, రంగాల పైడిరాజు, రాములమ్మ, సీలాతి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

- 72వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజాన వెంకటరావు, ధనలక్ష్మి, విజయ, నాగమణి, ఆదిలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, మధు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 86వ వార్డు భరత్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలిసి ప్రతీ ఇంటిని సందర్శించారు. జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వెలుగుల పరశురాముడు, శ్రీనివాస్‌పట్నాయక్, బాలకృష్ణ, చంద్రిక, రాజు తదితరులు పాల్గొన్నారు.

- 87వ వార్డు కళింగవీధి సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రగడ శ్రీనివాసరావు, చిత్రాడ వెంకటరమణ, ప్రగడ గోవిందరాజులు, ఆడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.
- 88వ వార్డు కాపుజగ్గరాజుపేట సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నమ్మి శ్రీనివాస్ ప్రసాద్, మాడిస అప్పలరాజు, గుంట్ల లక్ష్మి, సంద్రాన అప్పలరాజు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

65వ వార్డు వాంబే కాలనీలో..

పెదగంట్యాడ: మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా 65వ వార్డు వాంబే కాలనీలో నాయకులు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో మద్దాల అప్పారావు, లోకనాథరావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'కు విశేష స్పందన

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు గల్లవానిపాలెంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. ప్రతీ గడపలో కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న, మామిడి శ్రీను, జెర్రిపోతుల సమర, ప్రసాద్‌రాజు గణపతి, హర్ష, పండూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని 68వ వార్డు చినఅక్కిరెడ్డిపాలెంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లారు. జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బోసెల జోసెఫ్, కోడా రాజారావు, వరదాడ వెంకటరమణ, సంద్రాన నూక రాజు, నేలపాటి సత్యవతి, సంబారు రాజు, తెంటు గోపాలరావు, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

- 69వ వార్డు తుంగ్లాంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షుడు, ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. విరోతి రావు, సాలాపు వెంకటరావు, కృష్ణంరాజు, కాకి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గల్లవానిపాలెంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న బృందం


అక్కిరెడ్డిపాలెంలో మహిళకు పథకాలను వివరిస్తున్న లతీష్

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు


70వ వార్డులో లబ్ధిదారుకు బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు రావాలంటే జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 70వ వార్డు దశమికొండ కాలనీలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఇప్పటివరకు వర్తించిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, పాలఘాట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10 మంది జూదరుల అరెస్ట్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులు టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో పట్టుబడ్డారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలివి.. స్టీల్‌ప్లాంట్ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న కంచితోటలో కొంత మంది పేకాడుతున్న సమాచారం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలిసింది. వారు సాయంత్రం అకస్మాత్తుగా దాడి చేయడంతో 10 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 155,800 నగదు, 7 ఆండ్రాయిడ్ ఫోన్లు, రెండు కీపాడ్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, కారుతో పాటు పేక దస్తాలను స్వాధీనం చేసుకున్నారు. వారిని ప్రశ్నించగా జి. ఆనందరెడ్డి అనే వ్యక్తి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వారిపై స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేశారు.

18న సీజ్ చేసిన వాహనాల వేలం


గాజువాక ఆర్టీవో జయప్రకాష్

అగనంపూడి: వాహనాల పన్నులు చెల్లించకపోవడంతో గాజువాక ఆర్టీవో కార్యాలయం సీజ్ చేసిన 15 వాహనాలకు ఈ నెల 18న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు గాజువాక ఆర్టీవో జయప్రకాష్ తెలిపారు. వాహనాల పన్ను చెల్లించకుండా రోడ్డు మీద తిరుగుతున్న వాహనాలను ఇటీవల సీజ్ చేయడం చేశామని, సకాలంలో పన్ను చెల్లించి వాటిని తిరిగి తీసుకువెళ్లని కారణంగా ఒక ట్రాక్టర్, రెండు టాటా మ్యాజిక్ వ్యానులు, ఏస్ ట్రక్ ఒకటి, పది మోటార్ సైకిళ్లను వేలం వేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు 18వ తేదీలోగా రూ.5వేల డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి కార్యాలయంలో సమర్పించాలని, వివరాలకు అగనంపూడిలోని కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా, వాహనదారులు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా శ్రీరామ హోమం

గాజువాక: పాతకర్ణవానిపాలెంలోని రామాలయ ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా శ్రీరామ హోమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. సూర్య నమస్కారాలు, నవగ్రహ మండప పూజ, మహారుద్రాభిషేకం చేశారు. బుధవారం సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ పెద్దలు కరణంరెడ్డి నర్సింగరావు, సిరసపల్లి అప్పారావు తెలిపారు.


అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి పూలే


85వ వార్డు నిర్వాసిత కాలనీలో పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నేతలు


పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న భెల్ హెచ్‌ఆర్ ఏజీఎం రాజు


స్టీల్‌ప్లాంట్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు


పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న పప్పు రాజారావు

పెదగంట్యాడ: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సంఘ సంస్కర్తగా, సామాజిక తత్వవేత్తగా పూలే చేసిన సేవలు నిరుపమానమన్నారు. బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పూలే జయంతిని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకరనారాయణ, చిత్రాడ అప్పారావు, నాయుడు, ప్రమీల, రామలక్ష్మి, రమ, లక్ష్మి, పిట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూలే అడుగుజాడల్లో నడవాలి

అగనంపూడి: అభ్యుదయవాది జ్యోతీరావు పూలే ఆశయసాధనకు ఆయన అడుగుజాడల్లో నడవాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు తోకాడ రాము, అగనంపూడి హార్టికల్చరల్ సొసైటీ అధ్యక్షుడు, బీసీ సంఘం నాయకులు నెల్లి శ్రీనివాసరావు అన్నారు. 85వ వార్డు పెదమడక కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలేకు ఘన నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు బి.అర్జునరావు, బి.సత్యనారాయణ, వై.బుజ్జి, టి.వెంకటరమణ, ఎ.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- 79వ వార్డు పాత అగనంపూడి సత్రం కూడలిలో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలేకు నివాళులర్పించారు. సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగరాల అప్పారావు, శశిధర్, తోటాడ బొరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో..

గాజువాక: గాజువాక బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, స్థానిక నాయకులు సునీల్, మెరిండా యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- అక్కిరెడ్డిపాలెం: పూలే జయంతిని భెల్ ఓబీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏ 28లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి సంస్థ హెచ్‌ఆర్ ఏజీఎం ఎం.వి.ఎస్.ఎన్.రాజు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సంస్థలో జ్యోతీరావు పూలే విగ్రహం ఏర్పాటుకు హెచ్‌ఆర్ హెడ్‌కు సంఘం కార్యదర్శి ఉరుకూటి బాబూరావు విజ్ఞప్తి చేశారు. లైజనింగ్ ఆఫీసర్ వర్మ, మిశ్రా, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీసీల ఆరాధ్య దైవం

ఉక్కునగరం: బీసీల ఆరాధ్యదైవం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలోని యాతశెట్టి బలిజ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. సంఘం నాయకులు నెల్లి అప్పలరాజు, బత్తిన పరదేశి, సంపంగి ఈశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 87వ వార్డు సిద్ధార్థనగర్ లైబ్రరీలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుందరమూర్తి, జె.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

- కూర్మన్నపాలెం జంక్షన్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. స్టీల్‌ప్లాంట్ ఓబీసీ నాయకులు పిల్లి చంద్రరావు, ప్రకాష్‌రావు, తేలు రామారావు, కె.మనోజ్ పాల్గొన్నారు.
- కూర్మన్నపాలెం కూడలి వద్ద గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు.
- కూర్మన్నపాలెం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో పూలే జయంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో...

ఉక్కునగరం: స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ పాయింట్ వద్ద నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, కర్రి దాలినాయుడు, మార్టుపూడి పరదేశి, అప్పలరాజు, పిట్టా రెడ్డి, డి. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

- స్టీల్ ఓబీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉక్కునగరం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి హెచ్‌ఆర్ సీజీఎం కె. శ్రీనివాసరావు నివాళి అర్పించారు. హెచ్‌ఆర్ జీఎం కె. సంజీవరావు, లైజన్ ఆఫీసర్ జి. అప్పారావు, అసోసియేషన్ అధ్యక్షుడు బి. అప్పారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ పరిశీలన


అధికారులతో చర్చిస్తున్న ఆర్జేడీ జ్యోతి కుమారి

గాజువాక: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన జగనన్న విద్యా కానుక కిట్లను పాఠశాలలు తెరవకముందే సిద్ధంగా ఉంచడం కోసం మండల స్థాయిలో ఒక స్టాక్ పాయింట్‌ను సిద్ధం చేశారు. గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ పాయింట్‌ను ఆర్జేడీ జ్యోతి కుమారి మంగళవారం పరిశీలించారు. జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళ, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ శ్రీనివాసరావు, గాజువాక మండల విద్యాశాఖాధికారి బి.పైడినాయుడు తదితరులతో పాఠశాలను సందర్శించిన ఆర్జేడీ తొలుత ఇక్కడి గదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది 50 పాఠశాలల విద్యార్థులకు సుమారు 8,700 కిట్లను ఇవ్వనున్నట్టు తెలిపారు. గాజువాక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అరుణ్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీవో బి.అప్పలనాయుడు, సీఎంవో సీహెచ్.శిరీష రాణి తదితరులు పాల్గొన్నారు.

నడుపూరు జెడ్పీ హైస్కూల్లో..

పెదగంట్యాడ: నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లను ఉంచే స్టాక్‌పాయింట్‌ను ఆర్జేడీ జ్యోతికుమారి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ పెదగంట్యాడ మండల పరిధిలో ఈ ఏడాది సుమారు 35 స్కూళ్లకు సంబంధించి 5,325 కిట్లను పంపిణీ చేయనున్నామని తెలిపారు. హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం


పౌష్టికాహార ప్రయోజనాలను వివరిస్తున్న వరలక్ష్మి

పెదగంట్యాడ: పౌష్టికాహారంతో చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని వాసవ్య మహిళా మండలికి చెందిన కుశాల్ మెటర్నల్ హెల్త్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ వరలక్ష్మి అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు ప్రియదర్శిని కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్, కుశాల్ ప్రతినిధులు రాగి లడ్డూ, కొర్రలతో ఉప్మా చేసి పెట్టారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం నాగమణి, మహిళా పోలీస్ శ్రావణి, ఆశ, అరుణ, అరుణా భాయి తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం


కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న దేవన్‌రెడ్డి తదితరులు

గాజువాక: కంటి ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్‌రెడ్డి సూచించారు. బెస్ట్ విజన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో పీపీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్తగాజువాక భానోజీ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ధర్మాల శ్రీను, గొందేశి ధన ప్రకాశ్‌రెడ్డి, రామలింగారెడ్డి, లోకనాథం, మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సోదర భావానికి ప్రతీక 'ఇఫ్తార్'


ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: సోదర భావానికి ఇఫ్తార్ విందు ప్రతీక అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బీసీ రోడ్‌లోని ఈ బిలాల్ మసీద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, మసీదు కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మజ్హరుల్ హక్, మజీద్‌భాయ్, చోటూభాయ్, ఇర్ఫాన్, సాహిద్, పర్వేజ్, జహీర్, మోతి, ఖాజా, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఒత్తిడి దూరం


త్రోబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ వేణుగోపాలరావు

ఉక్కునగరం: నిత్యం పని ఒత్తిడిలో ఉండే మహిళలు క్రీడల్లో పాల్గొవడం అవసరమని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.వి. వేణుగోపాలరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల ఇంటర్ సెక్టర్ క్రీడల పోటీలు నిర్వహించారు. మంగళవారం స్పోర్ట్స్ విభాగంలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో అధిక సంఖ్యలో గృహిణులు పాల్గొవడం అభినందనీయమన్నారు. స్పోర్ట్స్ విభాగం ఇన్‌చార్జ్ సీజీఎం డాక్టర్ కె.హెచ్. ప్రకాశ్ పోటీల వివరాలను వెల్లడించారు. స్పోర్ట్స్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' సేవలు


ఆరోగ్య శ్రీ ద్వారా డిశ్చార్జి అయిన రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ పద్మ

అక్కిరెడ్డిపాలెం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని 69వ వార్డు నాతయ్యపాలెంలో మంగళవారం నిర్వహించారు. డాక్టర్ పి.పద్మ 60 మందికి వైద్యపరీక్షలు చేసి, నెలకు సరిపడా మందులు అందజేశారు. అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను పరీక్షించారు. మంచానికే పరిమితమైన అక్కిరెడ్డి సన్యాసమ్మ (48) ఇంటికి, ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన గౌరపల్లి రామునాయుడు (58) ఇంటికి డాక్టర్ పద్మ వెళ్లి వైద్యపరీక్షలు చేశారు. మందులను అందజేసి జాగ్రత్తలను సూచించారు. ఎంపీహెచ్‌వో రాజు, ఆరోగ్య పర్యవేక్షకుడు కె.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

గాజువాక: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్విరామంగా కృషి చేస్తోందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు అన్నారు. గాజువాకలో మంగళవారం నిర్వహించిన గాజువాక యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు సంఘటితంగా నిలిచి హక్కులను కాపాడుకోవాలన్నారు. గాజువాక యూనిట్ గౌరవాధ్యక్షుడు పితాని సూర్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర కార్యదర్శి పి.నారాయణ్, నాయకులు పరశురామ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.